క్లుప్తంగా

ఓటరు స్లిప్‌ల పంపిణీ



పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బూత్ లెవల్ అధికారుల ఆధ్వర్యంలో ఓటరు స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. బుధవారం పాన్‌గల్‌తో పాటు దావాత్‌ఖాన్‌పల్లిలో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ స్లిప్‌లను ఓటర్లకు అందజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని వారు సూచించారు. ఓటర్ స్లిప్‌లు ప్రతి ఓటరుకు అందించాలని జిల్లా అధికారులు సూచించడంతో దానికి అనుగుణంగా బూత్‌లెవల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ మహేష్, ఆయా గ్రామాల బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కొత్తకోట రూరల్: జిల్లా కేంద్రంలోని లక్ష్మీకృష్ణ గార్డెన్‌లో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో కొత్తకోటకు చెందిన గాడ్స్‌ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కరాటే విద్యార్థులు పాల్గొనగా తమ అకాడమీకి చెందిన ఎండీ సోహెల్, వేణు కటాస్ విభాగంలో, తేజ స్పైరింగ్ విభాగంలో బంగారు పతకం సాధించారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు ఇంతియాజ్, సలీం, హాజీ, జాఫర్, సాధిక్ తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను బరువులు, కొలతలు నమోదు చేసుకొని, పౌష్టికాహారం పంపిణీ చేశారు. బొల్లారం, వీపనగండ్ల, తూంకుంట, రంగవరం తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు నిర్వహించిన సర్వే ఆధారంగా పసిపిల్లలను శారీరకంగా ధృడంగా తయారవ్వాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గుడ్లు, బాలామృతం అందజేస్తుంది. కార్యక్రమంలో సుగుణాబాయ్, తిరుపతమ్మ, మహేశ్వరి, పారిజాత, సువర్ణ, రాధ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేసిన బైక్ మెకానిక్‌లు



వనపర్తి: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని మోటార్ సైకిల్ మెకానిక్‌లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మోటార్ సైకిల్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోని రక్తనిధి కేంద్రంలో వనపర్తి పట్టణానికి చెందిన సుమారు 19 మంది రక్తదానం చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం చేసిన వారిలో సత్యనారాయణ, కోటేష్, మారం రవికుమార్, మల్లేష్, సంఘంలోని మరో పదిహేను మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రంగారావు, ఆర్‌ఎంఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి పుచ్చలపల్లి సుందరయ్య

వనపర్తి టౌన్: భూస్వామ్య కుటుంబంలో పుట్టిన పుచ్చలపల్లి సుందరయ్య నిరుపేద ప్రజల విముక్తి కోసం జీవితమంతా పరితపించారని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. బుధవారం కమ్యూనిస్టు గాంధీ పుచ్చలపల్లి సుందరయ్య 111వ, జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారామ్ ప్రకాశ్ మాట్లాడుతూ.. నిరుపేదల పక్షపాతి సుందరయ్య అని, తాను నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా పేదలకు భూమి కోసం, భుక్తి కోసం, విముక్తిని కలిగించేందుకు ఎంతగానో శ్రమించాడని గుర్తుచేశారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, గంధం గట్టయ్య, వెంకటస్వామి, పరమేశ్వరచారి, నాగరాజు చారి, మురళీధరచారి పాల్గొన్నారు.





ఆత్మకూర్‌లో..



తెల్లరాళ్లపల్లితండాలో..



ఖిల్లాఘనపురంలో..

కార్మిక హక్కుల సాధనకు పోరాటం

ఆత్మకూర్: కార్మికుల హక్కులను కాపాడేందుకు అందరూ బాధ్యతగా కృషి చేయాలని నాయకులు కోరారు. మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆత్మకూర్‌లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ, సీఐటీయూ, జన్‌కో కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి విజయరాములు, సీఐటీయూ జిల్లా కోశాధికారి రాజు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ప్రసాద్, ఎంపీటీసీ హనుమంతు, శ్రీహరి, రాజు, రాబర్ట్, మోష, రాఘవేంద్ర, లక్ష్మీనారాయణశెట్టి, బుచ్చన్న, కురుమూర్తి, వెంకటేష్, రాజు, వెంకటన్న, రామకృష్ణ, యేసు, మోహన్, వెంకటేశ్, కిష్టన్న, జహీర్, శేఖర్, సుందర్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలో సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్, బీఆర్‌ఎస్ పార్టీల అనుబంధ సంఘాలు, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ సంఘాలు మేడే సంబురాలను ఘనంగా నిర్వహించారు. బజారు హమాలీ సంఘం సభ్యులు సైతం జెండా ఆవిష్కరించి వేడుకలు చేశారు. కార్యక్రమంలో అబ్రహం, రాజు, సామేలు, రాజన్న, భాస్కర్, జీఎస్ గోపి, ఆర్‌ఎస్ రమేష్, బుచ్చన్న, అజయ్, వెంకటేష్, శ్యాంసుందర్, నాగేంద్రమ్మ, ఎర్రన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు బుసిరెడ్డిపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో, మండలంలోని కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి, వెంగళాయిపల్లి గ్రామాల్లో సీపీఐ ఆధ్వర్యంలో రేమద్దుల, తెల్లరాళ్లపల్లితండాల్లో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎర్రజెండా చేత పట్టి కార్మికులు, కర్షకులు డప్పులతో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేణుగోపాల్, బాల్యానాయక్, దేవేందర్, శాగాపూర్ ఎంపీటీసీ సభ్యుడు సుబ్బయ్యయాదవ్, కుర్మయ్య, జంబులయ్య, మాజీ సర్పంచ్ శాంతమ్మ, కార్మికులు పాల్గొన్నారు.



అమరచింతలో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ అనుబంధ కార్మిక సంఘం నాయకులు

ఖిల్లాఘనపురం: హక్కుల సాధన కోసం ఉద్యోగ, కార్మికులు సిద్ధం కావాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద మే డే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాఘవులు, డాక్టర్ మేఘన, స్టాఫ్ నర్సు ప్రణీత, ఆస్పత్రి యూనియన్ కార్మికులు సాయికృష్ణ, భీమయ్య, నాగన్న, శివ, సంగీత, రంగమ్మ, ప్రమీల, భాగ్య, మనెమ్మ, భాస్కర్, నజ్మా, ప్రియాంక, స్వాతి పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సీఐటీయూ, హమాలీ సంఘం, పారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన కూడళ్లలో నాయకులు సీఐటీయూ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో బాలయ్య, పెద్దఖాజా రాములు, రాజు, గంగాధర్, అయూబ్, రంజిత్, రాజు, బాలయ్య, గంగన్న పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల వ్యాప్తంగా సీపీఎం, సీపీఐతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గోపల్దిన్నె, వీపనగండ్ల గ్రామాల్లో సీపీఎం నాయకులు, బొల్లారం సీపీఐ నాయకులు కార్మికుల జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, ఆశన్న, వెంకటయ్య, వెంకటేశ్వర్లగౌడ్, చల్మారెడ్డి, కురుమయ్య, వినోద్, స్వామి, భాస్కర్, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

మదనాపురం: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, అసంఘటిత కార్మికులందరూ దీనిని తిప్పి కొట్టాలని కార్మిక సంఘం నాయకుడు వెంకట్రాములు పిలుపునిచ్చారు. బుధవారం మే డే వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకొల్లు, తదితర గ్రామాల్లో కార్మిక జెండాను ఎగరవేశారు. తెలంగాణ ప్రగతిశీల సంఘం నాయకుడు ప్రసాద్ గోవిందహళ్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో మే డే వేడుకలను కార్మిక సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుర్మయ్య, రాము, వెంకటయ్య, బాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఐఎఫ్‌టీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మే డే కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలో హమాలీ, రిక్షా కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, ఐఎఫ్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గోపాల్‌పేటలో..



కేతేపల్లిలో..



దుప్పల్లిలో..



పాన్‌గల్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో..



వీపనగండ్లలో..



పెబ్బేరులో..



శ్రీరంగాపురంలో..



కొత్తకోటలో..

దావాత్‌ఖాన్‌పల్లిలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు

పాన్‌గల్: మండలంలోని దావాత్‌ఖాన్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సుభాష్‌నాయుడు అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో దావాత్‌ఖాన్‌పల్లి, ఆకునోనిపల్లి, ఆకునోనిపల్లెతండా గ్రామాల ఓటర్లకు ఎంతో ఉపయోగకరం అన్నారు. గతంలో దావాత్‌ఖాన్‌పల్లి గ్రామ ఓటర్లు మండల కేంద్రంలో, ఆకునోనిపల్లి, ఆకునోనిపల్లెతండా గ్రామాల ఓటర్లు మంగళ్లపల్లి గ్రామంలో మూడు, నాల్గు కిలోమీటర్లు నడిచి వెళ్లి ఓట్లు వేసే వారని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 444 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఈ పోలింగ్ స్టేషన్‌తో కలిపి మండలంలో మొత్తం 44 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు.

'విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి'



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. విద్యార్థి అవంతిక 9.8 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డీఈఓ గోవిందరాజులు, జీసీడీఓ సుబ్బలక్ష్మి, ఎస్‌ఓ వాణి విద్యార్థిని అవంతికను అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్నారు.

విద్యార్థినికి సన్మానం



వీపనగండ్ల: మండలంలోని గోపల్‌దిన్నెకు చెందిన భూమిక ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలవడంతో బుధవారం సీపీఎం నాయకులతో పాటు పలువురు గ్రామస్తులు విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని 9.5జీపీఏ సాధించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని ఉన్నత విద్యలో రాణించాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, నిరంజన్, వెంకటయ్య, భాస్కర్, కురుమయ్య, మద్దిలేటి, చిన్నదర్గా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తేనే ప్రతి ఇంటికి సంక్షేమం



వనపర్తిలో కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



కదిరెపాడులో మాట్లాడుతున్న జూపల్లి అరుణ్

వనపర్తి: కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే.. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 17, 21 వార్డులలోని ఆయా కాలనీల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓటువేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు ఓట్ల కోసం ప్రజలకు చెప్పే మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా వృద్ధులను కలిసి పదేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనపై ప్రస్తావించగా.. ఎవ్వరూ సంతృప్తి వ్యక్తం చేయటం లేదన్నారు. జిల్లా కేంద్రంలోని హరిజన వాడలోని నెలకొన్న సమస్యలను పార్లమెంట్ ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాగ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నాయకులు సతీష్, పట్టణ అధ్యక్షుడు చందర్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో ముందుకు సాగుదాం

పాన్‌గల్: నాగర్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.మల్లు రవి గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో పనిచేయాలని మంత్రి జూపల్లి తనయుడు జూపల్లి అరుణ్ అన్నారు. బుధవారం మండలంలోని కదిరెపాడు, శాగాపూర్, మాధరావుపల్లి గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల స్ఫూర్తితో అందరూ సమన్వయంతో పనిచేస్తూ మెజార్టీ సాధించాలన్నారు. ప్రభుత్వం అమలు చేసిన, అమలు చేయనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి రుణం తీర్చుకునేలా గెలుపును కానుకగా ఇచ్చేందుకు భారీ మెజార్టీని సాధించాలన్నారు. సమావేశంలో మండల పార్టీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్‌నాయుడు, రవికుమార్, రాముయాదవ్, పుల్లారావు, రామకృష్ణ, బాలరాజుయాదవ్, నరేందర్‌గౌడ్, దర్గయ్య నాయకులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఆత్మకూర్‌లో శిబిరం ప్రారంభిస్తున్న సీఐ, కమిషనర్



క్యాంపులో క్రీడలు ఆడిస్తున్న కోచ్ దేవేందర్

ఆత్మకూర్: క్రీడాకారులు, విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని సీఐ శివకుమార్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. బుధవారం ఆత్మకూర్‌లోని క్రీడాప్రాంగణంలో వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. వాలీబాల్ సీనియర్ కోచ్ ఖాదర్ ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి 31వరకు శిబిరం కొనసాగుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సందీప్‌రెడ్డి, అజ్మత్, బాలు, అజీం, నరేందర్, వాహబ దివాకర్, అఫ్రోజ్, మజహర్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: ప్రభుత్వం అందిస్తున్న అథ్లెటిక్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపును క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోచ్ దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ కోచింగ్ క్యాంపును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్యాంపును ఏర్పాటు చేసిందన్నారు. 14 ఏళ్ల బాలబాలికలకు మే 1 నుంచి 31 వరకు కోచింగ్ కొనసాగుతుందని తెలిపారు. క్రీడల్లో రాణించాలనుకునే బాలబాలికలకు ఈ క్యాంపు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు, నర్సింహులు, పాలవాదిరాజు, నరేష్ సాగర్, గోపి ముదిరాజ్, రవి బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

వనపర్తి టౌన్: కరోనా సమయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు చరిత్రలో నిలుస్తాయని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు బుద్ధారం మురారి పేర్కొన్నారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు గంగు మాధవరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు కోవిడ్ క్లిష్ట పరిస్థితుల్లో సైతం విధులు నిర్వర్తించి దేశాన్ని కాపాడారని గుర్తుచేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోరింగ్ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయాబ్ ఖాన్, ఐఎన్‌టీయూసీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గిరిజాదేవి, కోట్ల రవి, నందిమల్ల యాదయ్య, వెంకటేష్, దివాకర్, రోహిత్, జానకి రాములు, గణేష్ గౌడ్, పెంటన్న యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత



ఆత్మకూర్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి ఆత్మకూర్ మండలం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ గ్రేడ్‌లు సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థులు నిఖిల్‌చారి, భవ్యశ్రీ, ఆయోషనాజ్మీన్, తస్లీమాబేగం ను బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో అవోపా, క్లాస్‌మేట్ క్లబ్ వనపర్తి వారి ఆధ్వర్యంలో నగదు అందజేసి శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్‌సింగ్, జీహెచ్‌ఎంలు బాలరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, బలరాముడు, నిర్వాహకులు దోమశ్రీను, ప్రవీణ్, చంద్రశేఖర్, వెంకటేష్, జగదీష్, నాగరాజు, నవీన్ సహదేవుడు, గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి తేజస్విని మంగళవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించారు. బుధవారం వనపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విద్యార్థి తేజస్విని అభినందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీహరి రాజు, వహీద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోదీతోనే దేశంలో సుస్థిర పాలన



ఆత్మకూర్‌లో మాట్లాడుతున్న బంగ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి

ఆత్మకూర్/అమరచింత: దేశ రక్షణ ప్రధానమంత్రి మోదీతోనే సాధ్యమని, బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూర్, అమరచింతలో బీజేపీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ హయాంలో దేశం సుస్థిరంగా అభివృద్ధి సాధించిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే మతతత్వ రిజర్వేషన్లు ఎత్తేస్తారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఆత్మకూర్‌లో బైక్‌ర్యాలీ, అమరచింతలో రోడ్ షో ఉంటుందని, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో అశ్విన్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆనంద్, బాలకృష్ణ, వెంకట్, శ్యాం, సూరి, ఎల్లన్న, రాజు, మహేందర్‌రెడ్డి, మేర్వరాజు, నరాల నారాయణ, ఎస్.వెంకటేశ్వర్లు, భాస్కర్, నరసింహులు గౌడ్, బీంరెడ్డి, హరీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఖిల్లాఘనపురంలో..

ఖిల్లాఘనపురం: దేశం బాగు కోసం ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్రమోదీకి మద్దతు ఇవ్వాలని బీజేపీ జిల్లా నాయకులు ఆశన్న, విక్రం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 31 నుంచి 33వ బూత్‌ల పరిధిలో బూత్‌ల శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ కొరిగెల గోపి అధ్యక్షతన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీజేపి నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటరమణ, మండల ఉపాధ్యక్షుడు రాంచంద్రయ్య, బూత్‌ల అధ్యక్షులు బండారి నాగరాజు, కొరిగెల శివ, కాగితాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

కొత్తకోట రూరల్: అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పి.విశ్వేశ్వర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడిచిన 10ఏళ్ల బీజేపీ పాలనలో సామాన్యుడు బతుకలేని దుస్థితి వచ్చారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రైతులకు, పేదలకు న్యాయం చేసిన బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బాబురెడ్డి, కౌన్సిలర్ చీర్ల నాగన్నసాగర్, గంగాధర్‌శెట్టి, సుభాష్, రాములుయాదవ్, ప్రేమదానం, రవీందర్‌రెడ్డి, లాలు, పీఏసీఎస్ డైరెక్టర్ భాస్కర్, శ్రీనివాస్‌గౌడ్, వినోద్‌సాగర్, పాషా తదితరులు ఉన్నారు.



కొత్తకోటలో ప్రచారం చేస్తున్న నాయకులు

పెబ్బేరు రూరల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని అయ్యవారిపల్లిలో బుధవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలకు గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన పనులను వివరిస్తూ బీఆర్‌ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, పెద్దింటి వెంకటేష్, మాధవరెడ్డి, రాజశేఖర్, మద్దిలేటి, వడ్డె రమేష్ తదితరులు పాల్గొన్నారు.